కథ

## కారంపూడి వెంకట రామదాస్

# లైబ్రేరియన్

సత్యమిత్ర గ్రంథాలయం తలుపుతాళం తీసి నిట్టూరుస్తూ లోనికడుగుపెట్టాడు. ఈ దేశంలో ధూపదీప నైవేద్యాలకి నోచుకోని దేవాలయాలెన్నో. సరైన పుస్తకాలతోపాటూ కుర్చీలూ, టేబుల్స్ లేని గ్రంథాలయాలు కూడా అన్నేనని మనస్సులో అనుకున్నాడు. కాకపోతే ఈ గ్రంథాలయం మరింత దీనస్థితిలో వుంది.

పెచ్చులొచ్చేసిన గోడలూ - కూలడానికి సిద్ధంగా వున్న పై కప్పూ - కాళ్ళూడిన కుర్చీలూ! చివరికి కరెంటు కూడా లేకపోవటంతో వెలుగుంటేనే గ్రంథాలయం వెలుగు చూసేది. అసలే ఇంటర్నెట్ యుగం. పుస్తక పఠనం పూర్తిగా పడిపోయిన ఈ రోజుల్లో గ్రంథాలయాల మనుగడ సాగాలంటే..మారుతున్న కాలానికి తగిన విధంగా పోటీపడి కొత్త కొత్త ప్రక్రియలతో పాఠకులని అలరించవలసిందిపోయి, వున్న వాటిని కాపాడుకునే ప్రయత్నమైనా ప్రభుత్వం చేయకపోవడం అతడికి రోజూ మనస్థాపాన్ని కలిగించే విషయం.

'నిశబ్దము పాటించుము' అన్న క్యాప్షన్ వెలసిపోయి గ్రంథాలయపు గోడల నాలుగువైపులా సాక్షాత్కరిస్తున్నా, పాటించేవారు కద్దన్నది నిజంచేస్తూ గర్..గర్..మని శబ్దంతో ఎవరో యినపకుర్చీని లాగేసరికి అటువైపు చూసాడు సత్యమిత్ర.

నిశ్శబ్దానికి భంగం కలిగించింది గోవిందరావు. సుపరిచితుడే! గత ఐదేళ్ళుగా నియమం తప్పకుండా రోజూ రెండు పూటలా వచ్చే ఏకైక పాఠకుడు అతడే! ఇంటిపట్టునుంటున్నతడికి ఈ గ్రంథాలయమే ముఖ్య కాలక్షేపమన్న విషయం సత్యమిత్రకి బాగా తెలుసు. సత్యమిత్ర లైబ్రేరియన్ కావడంతో పరిచయం ఏర్పరచుకున్నాడు. పుస్తకాల్ని దాచుకోకుండా యిస్తాడన్న ఆశ ఆ పరిచయోద్దేశం కావొచ్చు. వీలైనంతలో ఆ పెద్దమనిషి కోరుకునే పుస్తకాల్ని వెతికి వెతికి మరీ యిస్తుంటాడు. అసలే చదివేవారి సంఖ్య అంతంత మాత్రమున్న ప్రస్తుత పరిస్థితిలో పాత తరంవారే సాహిత్యాన్ని ఆసక్తిగా చదివేది. అలాంటి వారంటే అతడికి గౌరవం. అందుకే వయసులో తనకంటే పదుల్లో పెద్దవాడైన గోవిందరావుపట్ల ప్రత్యేకశ్రద్ధ చూపుతాడు.

కాసేపు, ఈ పేపర్లూ ఆ పేపర్లూ తిరగేసీ సత్యమిత్ర రూమ్‌కొచ్చాడు గోవిందరావు.

''మిస్టర్ సత్యమిత్ర! కొత్త వీక్లీలన్నీ మార్కెట్లులోకొచ్చి మూడు రోజులైనా యింకా మన గ్రంథాలయ తలుపు తట్టలేదు. యిహ మంత్లీల విషయం మాట్లాడకపోతే మంచిది. వారాలకొద్దీ పాత పత్రికలే టేబుల్ మీద దొర్లుతుంటే మన గ్రంథాలయాలకి ఎవరయ్యా వస్తారు? నాలాంటి పనిలేనోడు తప్పా! ఈ సమస్య గత ఆరు నెలలుగా చూస్తున్నా .. నేటివరకు ఎటువంటి పరిష్కారం లేదు'' తన అసంతృప్తిని వెల్లడించాడు గోవిందరావు.



సత్యమిత్ర నవ్వాడు. ఎప్పటిమాదిరిగా, దినం విడిచి దినమైనా అతడలా నిలదీయడం...సత్యమిత్ర సర్దిచెప్పడం గత కొన్నినెలలుగా జరుగుతున్నదే.


''మీకు తెలీందేముందీ. రాష్ట్రంలో చాలా గ్రంథాలయాలు మూతపడినా ఎలాగో యిదిమాత్రం నడుస్తోంది. వచ్చే గ్రాంటు తక్కువ. అదీ నెలల జాప్యంతో. ఆ డబ్బుతో పత్రికలోళ్ళ బిల్లు సకాలంలో చెల్లించడం సాధ్యమా చెప్పండి? అందుకే పత్రికలోసేవారూ సకాలంలో వెయ్యరు'' అన్నాడు సత్యమిత్ర.

''మీ పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళకపోయావా?''

''అయ్యా..! ఈ నెలలో మూడో రిమైండర్ పంపా..చర్యలే తీసుకుంటున్నారో చెత్తబుట్ట దాఖలే చేస్తున్నారో..తెలియటంలే...మరికొన్నాళ్ళు వేచి చూడకతప్పదు''

''నువ్వు గట్టిగా ప్రయత్నం చేస్తే పై అధికారులు స్పందించకపోరు''

ఆ మాటలు సత్యమిత్రకి బాధని కలిగించినా తనని తాను



కంట్రోల్ చేసుకున్నాడు. ఎలాంటి భావాల్నీ కనపరచలేదు.

సత్యమిత్ర వాదిస్తే మేటర్ని సాగదీద్దామనుకున్న గోవిందరావుకి, అతడిమౌనం కాస్త నిరాశపరచింది. ఆ విషయాన్ని అసంతృప్తిగానే ఆరోజుకి అక్కడితో ఆపి బయటికి కదలక తప్పలేదు.

గోవిందరావుకి సత్యమిత్రమీద పీకలదాకా కోపంగా వుంది. అసలు అతడు యాక్షన్ తీసుకుంటున్నాడో లేదోనసే సందేహం ఒక వైపేతే, వస్తున్న ఫండ్స్ కానీ స్వాహా చేస్తున్నాడా? అన్న అనుమానం కూడా కలగకపోలేదు. గ్రంథాలయం సక్రమంగా నడవడం లేదని, కనీస అవసరాలు కూడా లేవని అక్కడికొచ్చే వారందరికీ తెలిసినా ఎవరూ ప్రశ్నించరు. తానే యిది లేదు, అది లేదంటూ ప్రశ్నలు లేవనెత్తేది. ఇలా లాభం లేదు. ఏదో ఒకటి చెయ్యాలనే స్థిరనిశ్చయానికొచ్చాడు.

ఆ రోజు గ్రంథాలయం మూసాక బయటపడుతున్న పాఠకుల్ని కలుసుకుని-

''సార్! నా పేరు గోవిందరావు. మిమ్మల్ని రోజూ యిక్కడ చూసే పరిచయంతో మాట్లాడుతున్నా. అసలు విషయం ఏమిటంటే.. యిది లైబ్రేరియేనా? సగానికి సగం పేపర్లు రావు. వీక్లీలు యితర మేగ్జైన్స్ వారాలతరబడీ మార్చుండవు. కొత్త నవలలూ, యితర పుస్తకాల మొహం చూసి చాన్నాళ్ళే అయింది. అసలెందుకీ దుస్థితి? మౌనంగా వుంటే మన హక్కులు సాధించుకోలేం. మన లైబ్రేరియన్ సరైనవాడు కాదనిపిస్తోంది. అందుకే ప్రశ్నించాలి. అవసరమైతే అధికారులని నిలదీయాలి'' అంటూ ఆవేశంగా మాట్లాడాడు గోవిందరావు.

ఆ పాఠకుల్లో ఓ పెద్ద మనిషి గోవిందరావు వైపు ఎగాదిగా చూసాడు. యితడెక్కడి ఆసామి? పనీపాటూ లేని శాల్తీలాగున్నాడు. సత్యమిత్రని అతడూ ఎరుగుడుడు. గోవిందరావు చెప్పినంత చెడ్డవాడు కాదేమోననిపిస్తోంది. అయినా ప్రభుత్వ గ్రంథాలయాల తీరుతెన్నులు అన్నిచోట్లా యించుమించు యిలాగే వుంటాయి. ఇతడిది వృధా ప్రయాసేమో అని తనలోతాను అనుకుని బయటికి మాత్రం-



''మీరు చెప్పింది ఓ విధంగా నిజమే సార్..! కాని ఏం చెయ్యగలం. ఏం చేసినా ఫలితం వుంటుందంటారా..?''

''అలా అని ప్రయత్నమే మొదలుపెట్టకపోతే ఎలా? పై అధికారుల దృష్టికి రాతపూర్వకంగానే మనవి చేస్తా! నాకు మద్దతుగా నిలవండీ..!''

''అంటే..!''

''అదే.. మీరంతా సంతకాలు చెయ్యండి. ఫలితం వుండకపోదు..''

ఇది విన్న అక్కడ మిగిలిన పాఠకులు సంతకాలే కదా అని తమ సంసిద్ధతని తెలియజేసారు.

వారంతా ఒప్పుకునేసరికి గోవిందరావుకి తన లక్ష్యసాధనలో తొలిమెట్టు అధిగమించాననే సంతోషం మొహంలో స్పష్టంగా కనబడింది.

★ ★ ★

ఆ రోజు అన్ని దినపత్రికలలో సైడ్ హెడ్డింగ్‌తో వచ్చిన ఓ వార్త గోవిందరావుని ఆకర్షించింది. అదేంటంటే - రాష్ట్ర గ్రంథాలయాల ఇన్‌చార్జిగా ప్రముఖ సాహితీవేత్త జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత శ్రీ శరత్‌చంద్రగారు ప్రభుత్వంచే నియమింపబడటం!

## మరో మంత్రం

**ఛార్మి కెరీర్‌ని కొత్త మలుపు తిప్పిన సినిమా 'మంత్ర'. 'మహా మహా' అంటూ అందులోని పాటైతే సూపర్ హిట్టయింది. ఇప్పుడు ఛార్మి నటిస్తున్న మరో మంత్ర సినిమా వస్తోంది. 'మంత్రకన్య' అనే పేరుగల ఈ సినిమా షూటింగ్ కామ్‌గా జరిగిపోయింది. 'మంత్ర'లాగే 'మంత్ర కన్య' కూడా ఛార్మి క్రేజ్‌ని ఎంతవరకూ పెంచుతుందో అనేది ఇప్పుడు అంతా అనుకుంటున్న సంగతి. ఏదేమైనా ప్రస్తుతం ఛార్మి టైమ్ బావుందనే చెప్పాలి.**

ఆ వార్తని ఆసక్తిగా చదివాడు. అందులో శరత్‌చంద్రని సంప్రదించవలసిన అడ్రస్ వివరాలు కూడా వుండటం గోవిందరావుకి మరింత ఆనందాన్ని కలిగించింది. ఇక తమ గ్రంథాలయానికి మంచిరోజులు వచ్చినట్లేనని మనసులో అనుకున్నాడు. అంతేకాదు తన ఆలోచనని ఆచరణలో పెట్టడానికి సరైన మార్గం దొరికిందని భావించాడు.

★ ★ ★

''సార్! మీరడిగిన ఫైల్స్ యివిగో! అలాగే ఈ రోజొచ్చిన పోస్టు యిది'' అంటూ వాటిని ప్యూన్ కైలాసం, శరత్‌చంద్ర టేబిల్‌మీద పెట్టాడు.

''సరే..చూస్తా! నువ్వెళ్ళి స్ట్రాంగ్ కాఫీ పట్రా..!'' అన్నాడు శరత్‌చంద్ర ప్యూన్‌తో.

''అలాగే సార్!'' అంటూ బయటికి నడిచాడు ప్యూన్.

ముందు వచ్చిన ఉత్తరాల్ని ఒక్కొక్కటి చదివాడు. అందులో ఎక్కువగా తనని అభినందిస్తూ శుభాకాంక్షలు అందించినవే. చివరికి మిగిలిన ఓ ఉత్తరాన్ని తీసి చదవడం మొదలుపెట్టాడు. చాలా ఆసక్తిగా సాగిన ఆ ఉత్తర సారాంశమేమిటంటే...

''ఆర్యా!

మొదటిగా రాష్ట్ర గ్రంథాలయాల ఇన్‌ఛార్జిగా మీరు నియమితులైనందుకు నా హృదయపూర్వక అభినందనలు. ఈ పదవికి మీలాంటి సాహితీసంపన్నుల ఎంపిక ప్రభుత్వం తీసుకున్న అతికొద్ది సరైన నిర్ణయాలలో నిస్సందేహంగా ఒకటి. మీ సారథ్యంలో ప్రభుత్వ గ్రంథాలయాల ప్రక్షాళన ఖాయమని ఆశిస్తున్నాము. సరస్వతీ నిలయాలైన మన గ్రంథాలయాలు అత్యంత దీనావస్థలో వున్న విషయం జగద్విదితం. ముఖ్యంగా పురాతనమైన గ్రంథాలయ పరిస్థితి మరింత శోచనీయం. దీనికి మా ప్రాంతపు గ్రంథాలయం మినహాయింపు కాదు. కూలడానికి సిద్ధంగా వున్న బిల్డింగ్, కొత్తపుస్తకాలకి నోచుకోని పాఠకులూ, సకాలంలో రాని సచిత్రవారపత్రికలూ.. అందుతున్నాయో లేదో తెలీని ప్రభుత్వ గ్రాంటులు..జీవచ్ఛవంలా మిగిలింది మా గ్రంథాలయం! ఫలితంగా నానాటికీ తరుగుతున్న పాఠకుల సంఖ్య! యిలాంటి తరుణంలో మన భాష మనుగడకే ముప్పువాటిల్లే అవకాశం లేకపోలేదు. మీరే ఆపద్బాంధవుడై మా గ్రంథాలయానికి తిరిగి మునుపటి కళని తీసుకురావలసిందిగా ప్రార్థన. ఈ వినతి నా ఒక్కడిదీ కాదు. గ్రంథాలయ పాఠక మహాశయులందరిదీ. వారి సంతకాల సేకరణతోపాటూ మా చిరునామా వివరాలు ఈ లేఖతోపాటూ జరపరుస్తున్నాను. తక్షణ చర్యకి శ్రీకారం చుడతారని ఆశిస్తూ..

ఇట్లు
గోవిందరావు
సాహిత్యాభిలాషి''

శరత్‌చంద్ర ఆ ఉత్తరాన్ని బాగా చదివాడు. వెంటనే ప్యూన్ని పిలిచి -

'కైలాసం! ఏర్పేడు గ్రామానికి చెందిన గ్రంథాలయ పూర్తి వివరాలు అరగంటలో నా టేబిల్ మీదుండాలి!''

''ఏది చిత్తూరుజిల్లాకి చెందినదేనా..?'' అడిగాడు కైలాసం.

శరత్‌చంద్ర ఆ ఉత్తరంలోని వివరాలని నిశితంగా గమనించీ -

''ఆ... అదే!''

''సరే..సార్..తీసుకొస్తా''

అరగంట గడవకముందే కైలాసం ఆ ఫైల్ని శరత్‌చంద్ర టేబిల్ మీదుంచాడు.

వెంటనే ఆ ఫైల్ని క్షుణ్ణంగా పరిశీలించాడు. ఆ గ్రంథాలయానికి సంబంధించిన పూర్తి వివరాలు అందులో వున్నాయి. ఆ ఫైల్ని పూర్తిగా చదివిన అతడి భృకుటి ముడిపడింది. బాగా ఆలోచించాడు. స్పందించాలి. వెంటనే స్పందించాలి. ఈ విషయంలో వెంటనే. చొరవచూపాలని ఒక నిశ్చయానికొచ్చాడు. వీలు చూసుకుని స్వయంగా ఆ గ్రామాన్ని పర్యటించాలనుకున్నాడు. ముందుగా తనకొచ్చిన ఉత్తరానికి జవాబు రాస్తూ-

''శ్రీ గోవిందరావుగారికి!

మీరు వ్రాసిన ఉత్తరం అందింది. గ్రంథాలయాలపట్ల మీకున్న ఆసక్తికి అభినందనలు. మీరు మా దృష్టికి తీసుకొచ్చిన విషయాన్ని కూలంకుషంగా పరిశీలించిన మీదట, ఈ విషయంలో స్పందించవలసిన బాధ్యత ఎంతైనా వుందని తలచి ఈ ఉత్తరాన్ని వ్రాస్తున్నాను. త్వరలో మీ ఊరి గ్రంథాలయాన్ని పర్యటించదలచాను. అంతవరకు ఈ విషయం మీరు గోప్యంగా వుంచ ప్రార్థన!

ఇట్లు
శరత్‌చంద్ర''

ఉత్తరాన్ని పూర్తిచేసి దాన్ని కైలాసానికిచ్చి పోస్టు చెయ్యమన్నాడు.

★ ★ ★

''పోస్ట్..'' అన్న కేక గోవిందరావుని ఆశ్చర్యానికి గురిచేసింది. ఉత్తరం! మళ్ళీ యిన్నాళ్ళ తరువాత ఆశ్చర్యం కాకా మరేంటి? ఎవర్నించబ్బా? అనుకుంటూ ఆ ఉత్తరాన్ని అందుకుని చించి చదివాడు. మొహంలో రంగులు మారాయి. ఆనందంతో అతడి మొహం వెలిగిపోయింది. ఎగిరిగంతెయ్యాలని వున్నా తనదా వయసు కాదని బుర్రకితట్టే కష్టంమీద తమాయించుకున్నాడు. తన ఉత్తరానికి యింత త్వరగా స్పందన లభిస్తుందని ఊహించని అతడికి ఆ జవాబు దేవునిరాతలా అనిపించింది. నిజమే! శరత్‌చంద్ర చెప్పినట్టు అతడి పర్యటన గోప్యంగా వుంచడమే సరైన నిర్ణయం. ఆకస్మిక తనిఖీ సత్యమిత్ర అవకతవకల్నీ రెడ్ హ్యాండెడ్గా పట్టేస్తుంది.

★ ★ ★

ఆరోజు ఆదివారం!

ఉదయం తొమ్మిదిగంటలు. సెలవుదినం కావడంతో గ్రంథాలయం రోజూకంటే ఎక్కువమంది పాఠకులతో నిండివుంది.

సత్యమిత్ర ఏవో రిజిష్టర్లు తిరగవేస్తున్నాడు.

గోవిందరావు ఎప్పటిలాగే అక్కడ వున్న పాత సంచికల్నే తిరగవేస్తున్నాడు. ఈ మధ్య పుస్తకాల మీద యింట్రెస్టుకంటే, శరత్‌చంద్ర ఎంత త్వరగా వచ్చి సత్యమిత్ర పనిపట్టే ఈ

## బాబోయ్ సెలీనా!

**సెలీనా జైట్లీ సంచలనం సృష్టించబోతోందిట. ఎలాగంటారా? 'కింగ్ కాన్' అనే సినిమాలోని ఓ పాటలో దాదాపు స్ట్రిప్పింగ్ చేయబోతోందిట. అంటే దుస్తుల్ని ఒకటొకటిగా జారవిడిచేయడం. సెన్సార్ వారి కత్తెర నుంచి ఈ సీను ఎలా బయటికొస్తుందని అనుకుంటున్నారో గానీ నిర్మాతా దర్శకులు ఇలా చేయమని అడగడం, సెలీనా ఒప్పుకోవడం కూడా జరిగిందిట. బాలీవుడ్డంతా హాట్ హాట్‌గా చెప్పుకుంటున్న ఈ వార్తని సెలీనా కూడా కన్ఫర్మ్ చేసింది. గోవిందా హీరోగా నటిస్తున్న ఈ సినిమా 2009లో రిలీజ్ అవుతుంది. ఇటీవల కాలంలో తన 'పర్సనాలిటీ' బాగా ఇంప్రూవ్ అయిందని చక్కని అందాన్ని తెరపై ఆరేస్తే తప్పేంటి అని ప్రశ్నిస్తోంది సెలీనా. బాబోయ్!**



గ్రంథాలయానికి ముక్తికలిగిస్తాడా! అని కళ్ళల్లో ఒత్తులేసుకుని చూస్తున్నాడు.

మరొక అరగంట గడిచిందో లేదో గ్రంథాలయం ముందు ఓ పెద్దకారు వచ్చి ఆగింది.

ఆ చప్పుడికి అక్కడి పాఠకులు వీధికేసి చూసారు. గోవిందరావు కూడా చూసాడు. కారు నుండి దిగిన ఓ వ్యక్తి సరాసరి గ్రంథాలయంలోకి అడుగిడటం మరింత ఆశ్చర్యపరిచింది. కాలినడకన వచ్చేవారే చాలామంది. మహా అయితే సైకిలో టూవీలర్ మీదో వచ్చేవారే అంతా. అటువంటిది పెద్దకారు నుండి దిగి లోనికి అడుగిడుతున్న అతడి వైపు అందరూ ఆశ్చర్యంగా చూసారు. గోవిందరావు ఆ వచ్చిన వ్యక్తిని చూసీ యితడు కానీ.. శరత్‌చంద్ర కాదుకదా? అనుకుంటూ నిశితంగా పరిశీలించాడు. బాగా గమనించిన మీదట, యస్.నో డౌట్.. యితడే శరత్‌చంద్ర! పేపర్లలో అప్పుడప్పుడూ వచ్చే అతడి ఫోటోని గుర్తుకు తెచ్చుకుని మనసులోనే పోల్చి చూసుకున్నాడు. కాకపోతే కాస్త తేడా కనబడినా అతడే శరత్‌చంద్ర అని నిశ్చయానికొచ్చాడు. అంతే! మనసు ఆనందంతో నిండిపోయింది. ఇక అక్కడ జరిగే ఉత్కంఠభరితమైన సన్నివేశాల కోసం తనని తాను సిద్ధం చేసుకున్నాడు.

కారు దిగి లోనికొచ్చిన వ్యక్తిని దగ్గరనుండి చూసాడో లేదో సత్యమిత్ర తన సీటునుండి లేచి వచ్చి -

''సార్! మీరు శరత్‌చంద్ర కదూ..? ప్లీజ్ వెల్ కమ్ సార్!'' అంటూ సాదరంగా ఆహ్వానించి తన గదిలోకి తీసుకుని వెళ్ళి మొహమాట పడుతూనే తుప్పు పట్టిన కుర్చీని చూపించి కూర్చోమన్నాడు.

''నా పేరు సత్యమిత్ర సార్! నేనొక్కడినే ఈ గ్రంథాలయాన్ని చూసుకుంటున్నాను'' అన్నాడు సత్యమిత్ర.

''ఐయామ్ శరత్‌చంద్ర! ఈమధ్యే రాష్ట్ర గ్రంథాలయాల ఇన్‌ఛార్జిగా నియమింపబడిన విషయం మీకు తెలిసే వుంటుంది''

గోవిందరావు పేపరుమీంచి తొంగిచూస్తూ ఆ యిద్దరి సంభాషనల్ని చెవులెక్కపెట్టి మరీ వింటున్నాడు. మిగతా పాఠకులకి ఆ వచ్చింది ప్రముఖ రచయిత శరత్‌చంద్ర అని యిప్పుడిప్పుడే తెలియడంతో వారు కూడా ఆసక్తిగా అతడికేసి చూస్తున్నారు.

''సత్యమిత్రగారూ! నా ఈ రాకకి కారణం మనిద్దరమే కాకుండా పాఠకులందరికీ తెలియవలసిన అవసరం ఎంతైనా వుంది. అందుకే పాఠకుల మధ్యే మనం చర్చించడం వుచితంగా నాకు తోస్తోంది. రీడింగ్ రూమ్‌లో కూర్చుని మాట్లాడుకుంటే బాగుంటుంది'' అన్నాడు శరత్‌చంద్ర.

''సరే..సార్!'' అంటూ తన సీటునుండి లేచి సత్యమిత్ర నిలబడ్డాడు.

ఇద్దరూ ఆ గదినుండి తిన్నగా పాఠకులున్న రూమ్‌కొచ్చారు. అక్కడ ఖాళీగా వున్న కుర్చీల్లో యిద్దరూ ఆసీనులైయ్యారు.

''పాఠకులకి చిన్న మనవి!'' అంటూ అక్కడి వారి నుద్దేశించి మొదలుపెట్టాడు శరత్‌చంద్ర.

''ముందుగా మీ పఠనానికి అంతరాయం కలిగించినందుకు మన్నించండి. నా పేరు శరత్‌చంద్ర. రాష్ట్రగ్రంథాలయాల ఇన్‌చార్జిని'' అంటూ తనని తాను పరిచయం చేసుకున్నాడు.

గోవిందరావు పేపరు పక్కన పెట్టి శరత్‌చంద్ర చెప్పింది శ్రద్ధగా వింటున్నాడు.

''గ్రంథాలయ తీరుతెన్నులు గమనించేందుకు నేను యిక్కడికి రాలేదు. ఓ సాహిత్యాభిలాషి ఫిర్యాదుమేరకు యిక్కడికి రావడం జరిగింది. అతడి పేరు గోవిందరావు. అతనిక్కడే మీలో కనుక వుంటే దయచేసి నిలబడి పరిచయం చేసుకోవచ్చు'' అన్నాడు శరత్‌చంద్ర.

ఇది విన్న గోవిందరావు లేచి నుంచున్నాడు.

''నా పేరు గోవిందరావు. ఆ ఫిర్యాదు యిచ్చింది నేనే! నాకెందుకులే అని ప్రతి ఒక్కరూ ఊరుకుంటే ఏ సమస్యైనా ఎట్లా తీరుతుంది? ఎవరో ఒకరు ముందడుగు వేయకతప్పదు. ఆ అడుగునాదే ఎందుకు కాకూడదూ? అని భావించి ఆ ఫిర్యాదు చేసింది నేనే. మీరు తగినచర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను'' అన్నాడు గోవిందరావు.

''రోగాన్నీ డాక్టరుకి చెప్పుకోకపోతే ఎవరికి నష్టం? మనకే! అలాగే.. సమాజంలోని సమస్యలని అధికారుల దృష్టికి తీసుకురాకపోతే సమాజానికి నష్టం. అంటే మనకేనన్నమాట! మన గోవిందరావు చేసిన ఫిర్యాదు మూలంగా ఈరోజు ఓ నిజం వెలుగు చూసింది. కూలడానికి సిద్ధంగా వున్న ఈ బిల్డింగ్.. కొత్తపుస్తకాలకి మొహం వాచిన మీరూ.. సకాలానికి రాని వారపత్రికలూ.. అసలు కరంటే లేని ఈ గ్రంథాలయ దుస్థితి చూసీ స్వయాన ఆ సరస్వతీ దేవికే కంట నీరొచ్చేటట్టుంది. ఈ గ్రంథాలయ ఇన్-చార్జ్ సత్యమిత్ర యిన్నాళ్ళూ



## ప్రీతీ మెచ్చిన ఆంటీ

**అమితాబ్-అభిషేక్-ఐశ్వర్యారాయ్‌లతోపాటు విదేశాల్లో స్టేజ్ షోల కోసం మరికొంత మంది బాలీవుడ్ తారలతోపాటు ప్రీతీ జింతా కూడా వెళ్లిందీ మధ్య. ఈ షోలలో పాల్గొనకపోయినా ఒక్కర్తే ఇండియాలో వుండి చేసేదేముందని జయాబచ్చన్ కూడా వారితో ఎకంపెనీ అయిపోయింది. ఈ టూరులో జయ-ప్రీతీలు తెగ 'దోస్తీ' చేసేశారట. 'నిజంగా జయా ఆంటీ ఎంత మంచివారో, నాతో ఎంతగానో కలిసిపోయి సరదాగా వున్నారు' అంటూ ప్రీతీ జింతా తెగ పొగుడుతోందిప్పుడు. ఎందుకో అంతగా ఈ పొగడ్తలు అని చెవులు కొరుక్కుంటున్నారు సినీజనాలు.**

ఏం చేస్తున్నట్టు? అతడు తనవృత్తికి న్యాయం చేస్తున్నాడా? అతడు నిజాయితీపరుడేనా? అతడేనా ఈ స్థితికి కారణం?'' అని కాసేపాగాడు శరత్ చంద్ర.

పాఠకులంతా ఊపిరిబిగపట్టి వింటున్నారు. గోవిందరావుకి టెన్షన్ పెరిగిపోతోంది.

అయితే యిటు సత్యమిత్ర మొహంలో ఎటువంటి భావాలూ లేవు. మౌనంగా వింటున్నాడు.

**బిగ్ బాస్ శిల్పాశెట్టి**

**బ్రిటన్ టీవీలో 'బిగ్ బ్రదర్' రియాలిటీ షోతో అంతర్జాతీయంగా ఖ్యాతికెక్కింది శిల్పాశెట్టి. సోనీ చానల్ వారు ఇండియాలో కూడా 2006లో 'బిగ్ బ్రదర్' అనే రియాలిటీ షో నిర్వహించారు. ఇప్పుడు రెండోసారి సోనీలో ఆరంభమవుతున్న 'బిగ్ బాస్' రియాలిటీ షోకి శిల్పాశెట్టి హోస్ట్‌గా వ్యవహరించడం ఈ కార్యక్రమానికి కొత్త క్రేజ్‌ని తెచ్చి పెట్టింది. మొదటి షోకి అర్షద్ వార్సీ హోస్ట్. మూడు నెలల పాటు సాగే ఈ షో వల్ల శిల్పాశెట్టికి మరింత పాపులారిటీ రావడం ఖాయం అన్నమాట.**



''కాదూ..కాదూ..కానే కాదు!'' అన్నాడు శరత్‌చంద్ర ఉద్వేగంతో.

ఈ సమాధానానికి అక్కడివారు నివ్వెరపోయారు.

అక్కడ కొన్ని క్షణాలు నిశ్శబ్దం.

శరత్‌చంద్ర మళ్ళీ అందుకున్నాడు.

''మీకు తెలియని పచ్చి నిజమేంటంటే..మా రికార్డులలో ఈ గ్రంథాలయం ఎప్పుడో మూతపడింది. ఈ గ్రంథాలయానికి అన్ని గ్రాంటులు ఆపివేయబడి చాలా కాలమైంది. ఈ గ్రంథాలయాన్ని మూసివేయవలసిందిగా ప్రభుత్వం ఆరునెలలక్రితమే ఆదేశాలు జారీచేసింది. కానీ నిజమైన సాహిత్యాభిలాషైన సత్యమిత్ర ఆ పని చెయ్యలేకపోయాడు. తన చేతులతోతానే గర్భగుడిలో దీపాన్ని ఆపేయలేని పూజారిలా ఈ గ్రంథాలయానికి చూస్తూ చూస్తూ తన స్వహస్తాలతో శాశ్వతంగా తాళం వేయలేకా రోజూ తన విధులని యధావిధిగా నిర్వహిస్తూ ఆ సరస్వతీదేవికి నిత్య ఆరాధన చేస్తున్న జీతభత్యం లేని పూజారి ఈ సత్యమిత్ర! ఒకవైపు గత ఆరునెలలుగా సెలవులో కొనసాగుతూ ప్రభుత్వంతో ఈ గ్రంథాలయ పునఃప్రారంభానికి పోరాడుతూనే మరోవైపు తన సొంత ఖర్చులతో చేతనైనన్ని పత్రికలని కొంటూ ఈ గ్రంథాలయాన్ని ఒంటిచేత్తో నడిపిస్తున్న మహోన్నతమైన వ్యక్తి మన సత్యమిత్ర! మీరు ఈపాటైనా పత్రికల్ని యిక్కడ చూడగలుగుతున్నారంటే అది యితడి చలవే! తాను చేస్తున్న ఈ సేవ నలుగురికీ చెప్పుకోవడం యిష్టం లేని నిరాడంబరుడు! మీరు మాట్లాడే అవాకులు, చెవాకులని చిరునవ్వుతో తేలిగ్గా తీసుకుంటూ తనవంతు సేవని మౌనంగా చేసుకుపోతున్నాడు. గోవిందరావు గారూ! మిమ్మల్ని చూస్తుంటే ఏ ఆర్థిక యిబ్బందులూ లేక చీకూచింత లేని జీవితాన్ని గడుపుతున్నారనిపిస్తోంది. అటువంటి మీరు ఈ గ్రంథాలయ బాగుకోసం ఆలోచించవచ్చు. అంటే..దానర్థం ఖర్చు, కష్టంలేని పనైన ఓ కంప్లైంట్ పడేయడం కాదు. తృణమో ఫణమో ఆర్థిక సహాయాన్ని అందించి కొన్ని పత్రికలనైనా సకాలంలో తెప్పించే పని చేసుండొచ్చుగా? పైగా మీరు సాహిత్యాభిలాషినని చెప్పుకున్నారు. పోనీ, మీవద్దవుండే మంచి పుస్తకాల్నైనా ఈ లైబ్రెరీకీ డొనేట్ చేయ్యాలనే కనీస ఆలోచననైనా వచ్చిందా? లేదే! సత్యమిత్రేదో ఈ గ్రంథాలయాన్ని పట్టించుకోవడం లేదనుకుని అతడ్ని అనుమానించారు'' అని మళ్ళీ ఆగాడు శరత్‌చంద్ర.

శరత్‌చంద్ర చెప్పింది విన్న అక్కడి పాఠకులు హతాశులైయ్యారు. వారికి ఒక్కసారిగా సత్యమిత్ర పట్ల గౌరవభావం పెరిగిపోయింది. ఇక గోవిందరావు మొహంలో కత్తివేటుకి నెత్తుటి చుక్క లేదు.

శరత్‌చంద్ర చివరిగా మాట్లాడుతూ -

''నే చెప్పేదొకటే. మన రాష్ట్రంలో గ్రంథాలయాలు పరిరక్షింపబడాలంటే ప్రతి సాహిత్యాభిలాషీ డ్యూటీలోలేని లైబ్రేరియన్ కావాలి! ప్రభుత్వంతోపాటూ నడుం బిగించాలి. అవసరమైతే ఆర్థిక వనరులు చేకూరే ఉపాయాలు ఆలోచించాలి. యింటింటా కరపత్రాలతో తిరిగి ప్రజల్లో గ్రంథాలయాల పట్ల ఆసక్తిని కలిగించండి. గ్రంథాలయాలకి పెద్దలతో సహా పిల్లల్ని తోడ్కొని రమ్మనమని ప్రోత్సహించండి. మీరు పంచే ఆ కరపత్రాల వెనక మీ పలుకుబడిని ఉపయోగించి ప్రకటనల్ని సంపాదించి ప్రచురించండి. ఆ రాబడిని గ్రంథాలయానికి విరాళంగా యివ్వండి. అలాగే మీరు కొనే ఉత్తమ పుస్తకాలని మీరు చదివినంతరం గ్రంథాలయాలకి డొనేట్ చెయ్యండి. కవి, రచయితల సమ్మేళనాల్ని నిర్వహించి ప్రజల్లో మాతృభాష పట్ల మక్కువ పెంచండి. మన పురాతన సాహిత్యాలపై విస్తారంగా చర్చించండి. అదే మనలో అభిలాషని పెంచి.తద్వారా మన గ్రంథాలయాల్ని కాపాడుకోవాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో తప్పక అంకురిస్తుంది. ఇక నా వంతు బాధ్యతగా ఈ గ్రంథాలయాన్ని అధికారికంగా తక్షణం తెరవడమేగాక సత్యమిత్రలాంటి లైబ్రేరియన్ల సహకారంతో రాష్ట్రంలోని గ్రంథాలయాలకి మునుపటి స్వర్ణయుగాన్ని తీసుకొస్తానని మీ అందరికీ హామీ యిస్తున్నాను'' అంటూ ముగించాడు శరత్‌చంద్ర.

గోవిందరావు తల వాలింది. ఆలోచనలోపడ్డాడు. అతడే కాదు అక్కడున్న ప్రతి ఒక్కరూ ఆలోచనలోపడ్డారు.

☆